క్లుప్తంగా

భవానీ భక్తులకు ఉచిత అల్పాహారం



భక్తులకు అల్పాహారం అందజేస్తున్న దృశ్యం

రావికమతం : ఒమ్మవరం గ్రామంలోని శ్రీదుర్గాదేవి ఆలయం(శక్తిపీఠం) ధర్మకర్త చౌదరి దంపతులు ఆ గ్రామంతో పాటు పలు గ్రామాల్లోని భవానీ మాలధారణ భక్తులకు గురువారం భారీ అల్పాహారం ఏర్పాటు చేశారు. ఏడేళ్లుగా ఏటా ఈ కార్యక్రమాన్ని ఆయన నిర్వహిస్తున్నారు. ఈ ఏడాదీ కూడా దసరా నవరాత్రులు పూర్తయ్యే వరకూ వచ్చే భక్తులందరికీ అల్పాహారం ఏర్పాటు చేస్తామని విజయదశమి నాడు భోజన వసతి సమకూర్చనున్నట్టు ఆయన తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా భవానీ భక్తులంతా ఆ ఆలయంలో భారీ భజన కార్యక్రమం చేపట్టారు.

సీఎంకు సమగ్ర శిక్ష ఉద్యోగుల లేఖలు



పోస్ట్‌కార్డులు చూపుతున్న సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులు

నర్సీపట్నం : ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ విద్యాశాఖ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిరునామాకు ఉత్తరాలు రాసి, పోస్ట్ చేశారు. ప్రభుత్వం తమ విన్నపాన్ని పరిగణనలోకి తీసుకుంటుందని ఆశిస్తున్నామని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు వెంకట్రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పట్నాల సతీష్, ఎస్.రమేష్, ఎం.లోకేష్, బి.భవాని, ధారలక్ష్మి, రామలక్ష్మి పాల్గొన్నారు.

సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు

దేవరాపల్లి: మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖ అధికారి-1 బి. పడాల్‌దాసు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నెలలో రెండో శనివారం, దసరా ఇతర పండగ సెలవులతో పాటు వేసవి సెలవుల్లోను తరగతులు నిర్వహించరాదని బాలల హక్కు కమిషన్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు. ఈ ఉత్తర్వులతో సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే బాలల హక్కులకు భంగం వాటిల్లినట్లుగా భావించి సదరు స్కూల్ గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరిక జారీ చేశారు. దీనిపై ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

ఐదు గ్రామాల్లో రీ సర్వే

మాకవరపాలెం: మండలంలో మూడో విడతగా ఐదు గ్రామాల్లో జగనన్న శాశ్వత భూ హక్కు పథకంలో సమగ్ర భూముల రీ సర్వే చేపట్టామని తహసీల్దార్ ప్రసాదరావు తెలిపారు. ఆయన గురువారం మాట్లాడుతూ ఇప్పటికే రెండు విడతల్లో 13 గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందన్నారు. మూడో విడతగా తామరం , వజ్రగడ, ఎస్.జి.ఆర్.పి.అగ్రహారం, కొండల అగ్రహారం, అప్పన్నదొరపాలెం గ్రామాల్లో రీ సర్వే ప్రారంభించామన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి



భక్తాంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసిన సత్యనారాయణ, బృందం సభ్యులు

రావికమతం: హిందూ ధర్మం గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ చాటి చెప్పాలని విశ్వహిందూ పరిషత్ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బంకుపిల్లి సత్యనారాయణ అన్నారు. అనకాపల్లి జిల్లాలో గడచిన 10 రోజులుగా చేపట్టిన చైతన్య రథ యాత్ర గురువారం రావికమతం వచ్చింది. ఈ సందర్భంగా స్థానిక భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆయనతో పాటు బృందం సభ్యులు పూజలు చేశారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
7997958337, 7075709854, 7997958336

నిరుపేదల సంజీవిని ఆరోగ్య సురక్ష

డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



తాటిపర్తిలో పౌష్టికాహార స్టాల్స్ పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



తాటిపర్తిలో జగనన్న ఆరోగ్య సురక్షలో రిజిస్ట్రేషన్ చేస్తున్న దృశ్యం



మారేపల్లిలో వైద్య సేవలపై వృద్ధురాలిని ఆరా తీస్తున్న డిప్యూటీ సీఎం బూడి

మాడుగుల : నిరుపేదలను సంజీవనిలా కాపాడుతున్న పథకం జగనన్న ఆరోగ్య సురక్ష అని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలో తాటిపర్తి గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష నేడు రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల నిరుపేద కుటుంబాలను కాపాడుతుందన్నారు. కార్యక్రమంలో 14 రకాలు వైద్య పరీక్షలు నిర్వహించి 105 రకాల మందులు ఉచితంగా అందజేయడం దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు. ప్రజలు కష్టాలు తెలుసుకుని పథకాలు రూపొందించి లంచాలకు తావు లేకుండా ఇంటికే అందజేస్తున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా రావడం రాష్ట్ర ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారని అన్నారు. ఈ శిబిరంలో వైద్యాధికారులు ఐ.శివకళ్యాణి, కె.ఎం.నాయుడు, ఎస్.వై.ఎస్ రాహుల్, కె. లీలాప్రసాద్, ప్రసాద్ పాత్రులు 280 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. వైస్ ఎంపీపీ వెంకటరాజారామ్, తాటిపర్తి, సర్పంచ్ అల్లంగి గౌరీదేవి, మాడుగుల, శంకరం సర్పంచ్‌లు కళావతి, రమేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు సంజీవరావు, దేవరాపల్లి శ్రీనివాసరావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, గొల్లవిల్లి రాజేష్, ఎస్.ధన, తహశీల్దార్ పి.వి.రత్నం, ఎంపీడీవో మీనాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పీవో శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను డిప్యూటీ సీఎం బూడి తిలకించారు. సహజ పోషక వనరులు అందించే వంటకాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాలని సూచించారు.

గ్రామస్థాయిలో కార్పొరేట్ వైద్యం

దేవరాపల్లి : జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామ స్థాయిలో నిపుణులైన వైద్యులతో వైద్య సేవలందించడం దేశ చరిత్రలోనే ప్రప్రథమమని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మారేపల్లిలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌ను ఆయన సందర్శించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ఐసీడీఎస్ పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వం ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలతో పాటు రక్త పరీక్షలు చేసి మందులు అందజేస్తోందన్నారు. ప్రజా సంక్షేమం, ప్రజారోగ్యం కోసం నిత్యం పరితపించే సీఎం జగన్‌ను మరో ఆశీర్వదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ అవుగడ్డ కన్నతల్లి, ఎంపీటీసీ రామదేవి, ఉప సర్పంచ్ కన్నంనాయుడు, ఎంపీడీవో సుబ్బలక్ష్మి, ఇంచార్జ్ ఈవోపీఆర్డీ సంతోషి నళిని పాల్గొన్నారు.

బైలపూడిలో...

మాడుగుల : చీడికాడ మండలం బైలపూడి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సందర్శించారు. నాలుగున్నర ఏళ్లలో ఇచ్చిన మాట ప్రకారం 98 శాతం హామీలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. త్వరలో జరగనున్న గడపగడపకు కార్యక్రమంలో ఒక్క బైలపూడికే రూ.15 నుంచి రూ.20 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తానన్నారు. గ్రామస్తులు స్థలం సమకూర్చితే రూ 25 లక్షలు కళ్యాణ మండపానికి కూడా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనారోగ్యంలో బాధపడుతున్న వృద్ధ మహిళలను పలకరించి వైద్యం గురించి ఆరా తీశారు. ఎంపీపీ కురచా జయమ్మ, జెడ్పీటీసీ లాలం శారద జానకీరాం, దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండలపార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజబాబు, సర్పంచ్ జాజిమొగ్గల కన్నతల్లి, ఎంపీటీసీ గాడి నూకరత్నం , ఎంపీడీవో జయప్రకాష్, వైఎస్సార్‌సీపీ నాయకుడు స్వామినాయుడు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలకు అంచనాలకు మించి ఆదరణ



మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతల ప్రశాంతి



కొవ్వూరు శిబిరంలో రోగులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



శృంగవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ ఉలబాల శ్రీనివాస్

నాతవరం : నియోజకవర్గంలో ఏ గ్రామంలో చూసినా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి ప్రజలు ఊహించిన దాని కంటే అదనంగా వస్తున్నారని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రోగ్రామ్ అధికారి నేతల ప్రశాంతి అన్నారు. మండలంలో శృంగవరం గ్రామంలో గురువారం మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈశిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు పేద రోగులను గ్రామంలోనే పరీక్షించే అవకాశం లభించిందన్నారు. అధికంగా బీపీ షుగర్ పరీక్షలు చేసుకోవడానికి రోగులు వస్తున్నారన్నారు. వీటితో పాటు కంటికి సంబంధించి పరీక్షలకు వస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యులు ఉలబాల శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు కాళ్ల రమణ, ఎంఈవో కామిరెడ్డి వరహాలబాబు పాల్గొన్నారు.

శృంగవరంలో...

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ద్వారా పేదలకు గ్రామంలోనే అన్ని రకాల వైద్యసేవలు అందిస్తున్న సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిపై మరింత ఆదరణ ప్రజల నుంచి లభిస్తుందని వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు శృంగవరం సర్పంచ్ ఉలబాల శ్రీనివాస్ అన్నారు. శృంగవరం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈశిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు.

కొవ్వూరులో...

రోలుగుంట : అందరూ ఆరోగ్యంగా ఉండాలని, రోగాలతో ఎవరూ వైద్యం కోసం బాధపడకుండా వారి గ్రామాలకే వెళ్లి వైద్యం అందించే చర్యలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టారని ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. కొవ్వూరు గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 270 మంది రోగులకు వైద్య నిపుణులు కె.ధనలక్ష్మి, శ్రీనివాసరాజు,పంచాడ రేవతి, జి.కృష్ణ, పి.అభినవ్ కంటి, చెవు.ముక్కు, ఎముకలు, సాధారణ రోగాలకు సంబంధించి వైద్య పరీక్షలు చేసి మందులందించారు. నడవలేని రోగులను వలంటీర్లు టైరు రిక్షాలతో శిబిరానికి తీసుకువచ్చి వైద్యులకు చూపించారు. శిబిరం వద్ద ఐసీడీఎస్ నవధాన్యాలు, పోషక విలువలు కలిగిన పిండి పదార్థాలతో స్టాల్ ఏర్పాటు చేశారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం



శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ ఉమాశంకర్

నర్సీపట్నం : మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారి సహకారంతో రోటరీ క్లబ్ వారు శ్రీవాసవీ కళ్యాణ మండపంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రముఖ వ్యాపారి జె.బంగార్రాజు, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మహేష్, శ్రీనివాసరావు, ట్రెజరర్ కొండలరాయుడు, వెలగా నారాయణరావు, వినాయక పెదబాబు ప్రారంభించారు. ఇటీవల కాలంలో అనేక మంది క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని క్లబ్ అధ్యక్షుడు మహేష్ పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాధికి వైద్యం ఖరీదుతో కూడిందన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం క్యాన్సర్ వ్యాధి వైద్య నిపుణులు ఉమాశంకర్, గైకాలజిస్టు సుభద్ర, బీడీఎస్ రమ్య, ఎంబీబీఎస్ డాక్టర్ సౌజన్య క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 150 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు. శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ ఉమాశంకర్ మాట్లాడుతూ పుండు మానకపోవడం, బరుగు తగ్గడం, రొమ్ములో కణితి, మరెక్కడైనా కణితులు రావడం, విడవకుండా వచ్చే దగ్గు, మూత్రంలో మార్పు, ఆకలి లేకపోవడం, అధిక రక్తహీనత, తగ్గని జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.


రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి



కానాడ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ధర్మశ్రీ

రావికమతం : రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. రూ.88 లక్షలతో నిర్మిస్తున్న కానాడ రహదారి పనులను ఆయన గురువారం పరిశీలించారు. డిఈ ప్రసాద్, జేఈ సుమతి ఇతర అధికారులతో ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. రోడ్డు పనులు వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు, కుంచంగి కోటేశ్వరరావు, కేశంశెట్టి నూకరాజు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా స్వామి





అధ్యక్షుడు స్వామి , ప్రధాన కార్యదర్శి సింహాద్రప్పడు

చోడవరం రూరల్ : ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయు) చోడవరం మండలశాఖ అధ్యక్షుడుగా ఎం.వి.స్వామి ఎన్నికయ్యారు. గురువారం పీఆర్‌టీయు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పి.రామునాయుడు, ఎన్నికల పరిశీలకుడుగా పెద్దినాయుడు వ్యవహరించారు. ప్రధాన కార్యదర్శిగా జి.సింహాద్రప్పడు, అసోసియేట్ అధ్యక్షునిగా కె.త్రినాథ్, ఉపాధ్యక్షుడుగా జి.వి.రమణ, మహిళా ఉపాధ్యక్షురాలిగా జి.మల్లేశ్వరి, కార్యదర్శులుగా యు.రాజు, బి.కృష్ణారావు, మహిళా కార్యదర్శిగా సునీతలను ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గణేశ్వరరావు, వసుంధరాదేవి ఎన్నికయ్యారు. కాగా పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభించినట్టు ఆ యూనియన్ నాయకులు తెలిపారు.

రీ సర్వేతో భూ సమస్యలకు మోక్షం

- ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు
- చేనులపాలెం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ



చేనులపాలెం రైతులకు భూమి పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్న డిప్యూటీ సీఎం

దేవరాపల్లి : జగనన్న శాశ్వత భూ హక్కు-భూరక్ష, సమగ్ర భూ రీసర్వే పథకంతో ఎన్నో ఏళ్ల నాటి రైతుల భూ సమస్యలకు మోక్షం కలుగుతుందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మారేపల్లి పంచాయతీ శివారు శివరామ చేనులపాలెంలోని రైతులకు సంబంధించిన మూడు దశాబ్దాల నాటి భూ సమస్యను డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు పరిష్కరించారు. ఈ నేపథ్యంలోని శివరామ చేనులపాలెంకు చెందిన 8 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను తారువ క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా భూ సమస్యపై అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాలేదని, డిప్యూటీ సీఎం చొరవతో ఎట్టకేలకు తమ సమస్య పరిష్కారం కావడంతో పాటు తమ పేరిట పాస్ పుస్తకాలను సైతం అందజేశారని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. పట్టాలు అందుకున్న వారిలో దేముడమ్మ, రొంగలి రాము, రొంగలి అచ్చింనాయుడు, రొంగలి దేముడమ్మ, రొంగలి నారాయణ, ఈశ్వరరావు, రాము ఉన్నారు.

ముత్యమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు

మాడుగుల రూరల్: మండలంలో కె.జె.పురం గ్రామంలో గల ముత్యమాంబ ఆలయంలో గురువారం రాత్రి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రికి భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం డ్రా తీసి భక్తులకు చీరలు ఆలయ కమిటీ చైర్మన్ ఆడారి బాబ్జి చేతుల మీదుగా అందజేశారు. ఈ భజన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

భూ సమస్యపై ఆర్డీవో విచారణ




భూమిని పరిశీలిస్తున్న ఆర్డీవో జయరాం

మాకవరపాలెం : మాకవరపాలెంలోని రుత్తల పెంటమ్మకు చెందిన సుమారు 50 సెంట్ల భూమి సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన భూమిగా నమోదైనట్టు కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాలతో గురువారం ఆర్డీవో జయరాం తహసీల్దార్ ప్రసాదరావుతో కలిసి ఈ భూమిని పరిశీలించారు. నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు.

డివిజన్‌లో రీసర్వే డిసెంబర్ నెలాఖరుకు పూర్తి

- నర్సీపట్నం ఆర్డీవో హనుమంత వెంకట జయరామ్



మాట్లాడుతున్న నర్సీపట్నం ఆర్డీవో హనుమంత వెంకట జయరామ్

నాతవరం : నర్సీపట్నం రెవెన్యూ డివిజన్‌లో జగనన్న భూ రీసర్వే డిసెంబరు నెలాఖరుకు పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని నర్సీపట్నం ఆర్డీవో హనుమంత వెంకట జయరామ్ అన్నారు. ఆయన తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సాయంత్రం సర్వేయర్లు, వీఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. నర్సీపట్నం రెవెన్యూ డివిజన్‌లో మొత్తం 357 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, మొదట విడతలో 50 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేశామని తెలిపారు. రెండో విడతలో 102 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయడమే కాకుండా సరిహద్దులో జగనన్న భూరక్ష 2020 రాళ్లు ఏర్పాటు చేశామన్నారు. రైతులు సరిహద్దులో వేసే రాళ్లకు ప్రభుత్వం రాయి ఒక్కంటికి వేయడానికి రూ.150 చొప్పున చెల్లిస్తుందన్నారు. ఇంతవరకు వేసిన రాళ్లకు ప్రభుత్వం తహసీల్దార్ల అకౌంట్లకు డబ్బులు జమ చేసిందన్నారు. నిబంధనలు ప్రకారం భూ రీసర్వే చేసిన రెవెన్యూ గ్రామాల్లో రైతులకు ఆన్‌లైన్ పాస్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. మూడో విడత కింద డివిజన్‌లో 115 రెవెన్యూ గ్రామాల్లో రీసర్వే చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.

ప్రజారోగ్య రక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష

- చాకిపల్లి శిబిరాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



చాకిపల్లి శిబిరాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



మట్టవానిపాలెంలో రోగిని పరీక్ష చేస్తున్న వైద్యాధికారి శ్రీనివాస్



మట్టవానిపాలెంలో శిబిరానికి పెద్ద ఎత్తున హాజరైన రోగులు

చోడవరం: ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలో చాకిపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం గురువారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పోతల జానకీప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 260 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షుడు బండారు సత్యనారాయణ పర్యవేక్షించారు. ధర్మశ్రీ మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలోని లేని విధంగా ప్రజారోగ్యాన్ని పూర్తిగా రక్షించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో కృషిచేస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో ప్రతి గ్రామంలోనూ ఆరోగ్య శిబిరాలు పెట్టి ఏడురకాల వైద్య పరీక్షలు అక్కడికక్కడే చేయడంతోపాటు అవసరమైన మందులు కూడా ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్స్ విభాగం కార్యదర్శి దేవరపల్లి రవి, ఎంపీపీ గాడి కాసు, ఎంపీడీఓ శ్యామ్‌సుందర్, తహసీల్దార్ తిరుమలబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, ఈఓపీఆర్‌డీ చైతన్య, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ మహాలక్ష్మి శంకరరావు, పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రావు, గంటా కృష్ణ పాల్గొన్నారు.

స్పెషలిస్టు వైద్యసేవలు వినియోగించుకోండి

రావికమతం : గ్రామాల్లోనే స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. మట్టవానిపాలెం గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైద్యసేవలు ఎలా ఉన్నాయో పరిశీలించారు. ఐసీడీఎస్ పోషకాహార ఉత్పత్తుల స్టాల్‌ను పరిశీలించారు. వైద్య శిబిరానికి 306 మంది హాజరుకాగా, వారందరికీ బీపీ, షుగర్ చెక్ చేసి కౌంటర్ల వారీగా వారికి సంబంధిత వైద్యుని వద్దకు పంపించారు. రేడియాలజీ వైద్య నిపుణుడు మైసూరరెడ్డి, జనరల్ వైద్య నిపుణుడు అశోక్‌కుమార్ రావికమతం, కొత్తకోట పీహెచ్‌సీ వైద్యాధికారులు శ్రీనివాస్, శ్రీరజని రోగులకు సేవలందించారు. ఎంపీపీ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మినాయుడు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట : ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. కేపీ అగ్రహారం గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను పరిశీలించారు. వైద్య శిబిరంలో కేపీ అగ్రహారం,కొండపాలెం గ్రామాలకు చెందిన 405 మంది రోగులు వైద్య సేవలు పొందారు. 12 మందికి తీవ్ర అనారోగ్యం ఉన్నట్లు గుర్తించి ఆరోగ్యశ్రీలో మెరుగైన వైద్య సేవలకు రిఫర్ చేశారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, సర్పంచ్‌లు గోపిశెట్టి శ్రీను, పెదిరెడ్ల మాణిక్యం, ఎంపీటీసీ దేవర అప్పారావు పాల్గొన్నారు.

జిల్లాలో 210 జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి హేమంత్



ఆర్.వై.అగ్రహారంలో వైద్య సేవలను పర్యవేక్షిస్తున్న డీఎంహెచ్‌వో హేమంత్

కె.కోటపాడు/దేవరాపల్లి : అనకాపల్లి జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఇప్పటి వరకూ 210 సచివాలయాల్లో జరిగినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎ.హేమంత్ అన్నారు. కె.కోటపాడు మండలం ఆర్.వై.అగ్రహారం గ్రామం, దేవరాపల్లి మండలం మారేపల్లిలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఆయన సందర్శించారు. ఆయా శిబిరాల్లో అందుబాటులో ఉన్న మందులు, పేషంట్ రిజిస్ట్రేషన్, స్పెషలిస్ట్ వైద్యులు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పైసా ఖర్చు లేకుండా ప్రజలకు వైద్య సేవలు, ల్యాబ్ పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందజేస్తున్నామన్నారు. ఇప్పటి వరకూ జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా 54వేల మందికి వైద్యం అందించామన్నారు. కాగా ఆర్.వై.అగ్రహారంలో వైద్య శిబిరంలో 327 మందికి వైద్య సేవలను అందించినట్లు లంకవానిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారిణి నిర్మల తెలిపారు. మారేపల్లి హెల్త్ క్యాంప్‌లో ఆర్థోపెడిక్ వైద్య నిపుణుడు డా. అనిర్ విన్న, గైనిక్ వైద్య నిపుణులు డా.ఆర్.స్వప్నప్రియ, జనరల్ వైద్యులు డా. ఈ.పూజ్యమేఘన, డా.జి.గోవిందరెడ్డి 336 మందికి వైద్య సేవలు అందించారు. 397 మందికి ల్యాబ్ టెస్టులు చేశారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ సత్యనారాయణమూర్తి, సర్పంచ్ లక్ష్మి, ఈవోపీఆర్డీ ప్రసాద్, ఎంఈవో ప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ సన్యాసిరావు, సర్పంచ్ అవుగడ్డ కన్నతల్లి, ఎంపీటీసీ రామదేవి, ఎంపీడీవో సుబ్బలక్ష్మి, ఇంఛార్జ్ ఈవోపీఆర్డీ సంతోషి నళిని పాల్గొన్నారు.

జగనన్న కంటి వెలుగు విద్యార్థులకు వరం



విద్యార్థినులకు కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మాడుగుల రూరల్ : జగనన్న కంటి వెలుగు నిరుపేద విద్యార్థులకు వరంగా మారిందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. గురువారం తాటిపర్తి గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో ఆప్తాలమిస్ట్ అసిస్టెంట్ పల్లేల నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థినులకు కళ్లద్దాలు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన్నతనంలో నేత్ర సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులు చదువుపై దృష్టి సారించలేరనే ఉద్దేశ్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్న కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. గత నెలలో సుమారు 300 మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తే వారిలో 51 మంది విద్యార్థినులకు నేత్ర సమస్యలు ఉన్నట్టు తేలింది. వారందరికీ ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు.

బీమా రంగంలో అపార అవకాశాలు

చోడవరం రూరల్ : భారత బీమా రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని జీవిత బీమా సంస్థ చోడవరం శాఖ డెవలప్‌మెంట్ ఆఫీసర్ లావణ్యాదేవి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెరీర్ గైడెన్స్‌సెల్, వాణిజ్య, ఆర్థిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో «బీమారంగంలో ఉపాధి అవకాశాలు» అన్న అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎల్ఐసీ డీవో మాట్లాడుతూ ప్రస్తుతం దేశ జనాభాలో కేవలం 4 శాతం ప్రజలకు మాత్రమే బీమా పాలసీలు ఉన్నాయని, 2047 నాటికి నూరు శాతం ప్రజలకు బీమా పాలసీలు అందించాలన్న లక్ష్యంతో బీమా నియంత్రణ, అభివృద్ధి సంస్థ (ఐఆర్‌డిఏ) ప్రణాళికలు రూపొందిస్తుందని వెల్లడించారు. భవిష్యత్‌లో బీమా రంగంలో దక్కనున్న అవకాశాలపై విద్యార్థులు దృష్టి పెట్టాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పీవోలు బి.పిచ్చమ్మ, డి.మాల్యాద్రి, ఉపన్యాసకులు అప్పలనాయుడు, కృష్ణారావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ప్రధాని మోదీ నుంచి ప్రశంసలు



విద్యార్థులతో హెచ్ఎం అప్పారావు, ఉపాధ్యాయులు

రోలుగుంట : బీబీ పట్నం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 27 మంది విద్యార్థులు ప్రధాని నరేంద్రమోదీ నుంచి ప్రశంసలు అందుకున్నారు. ప్రధానమంత్రి పరీక్షా పే చర్చకు సంబంధించి దేశ వ్యాపితంగా 9,10 చదువుతున్న విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో సూచనలు, సలహాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈ పాఠశాల నుంచి 27 మంది పాలుపంచుకున్నారు. వీరిని అభినందిస్తూ ఢిల్లీ నుంచి పంపిన ప్రశంసాపత్రాలు విద్యార్థులకు పోస్టల్ ద్వారా చేరాయి. వారిని పాఠశాల హెచ్ఎం అప్పారావు , పీఎంసీ చైర్మన్ ఆకుల కిశోర్ గుప్తా, ఉపాధ్యాయులు అభినందించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నర్సీపట్నం డివిజన్:
నర్సీపట్నం : 9010234557
చోడవరం : 9010210265
మాడుగుల : 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com